ప్రజాశక్తి

గురువారం 28 నవంబర్ 2024



మేయర్‌తో అధికారులు భేటి

ప్రజాశక్తి-నెల్లూరు

మేయర్ స్రవంతిజయవర్ధన్‌ను నూతనంగా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హెచ్. ఇనాయతుల్లా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్.వంశీ నాథ్ రెడ్డి, టి. కార్తిక్ రెడ్డి, బి. సందీప్, టి.శరత్ బాబు, ఎస్. శ్రావణ్ కుమార్ బుధవారం మర్యాద పూర్వక భేటీ అయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులకు మేయర్ అభినందనలు తెలిపారు.

కార్పొరేషన్‌కు బడాబాబులు షాక్..!

- రూ.200 కోట్ల పన్ను బకాయిలు
- రూ .100 కోట్లు మొండివి..రూ.100 కోట్లు ఇప్పటివి
- రాజకీయ నేతల అండదండలు
- పేద, మధ్య తరగతి జనంపై భారాలు

రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించడానికి పేద, మధ్య తరగతి జనంపై పన్ను భారాలు మోపడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఇటీవల రోడ్లు టాక్స్ వేయడానికి సన్నాహాలు చేసింది..తాజాగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలంటే పన్నులు కావాల్సిందేనని మంత్రి పి.నారాయణ చెబుతున్నారు. ఇందుకోసం జనంపై భారాలు మోపాలని ఆదేశించినట్లు తెలిసింది. నెల్లూరు నగరంలో సుమారు రూ.100 కోట్లు పన్ను బకాయిలున్నట్లు తెలిసింది. తాజాగా మరో రూ. 100 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉంది. సుమారు రూ.200 కోట్ల పన్నులను రాబట్టడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తుంది. కార్పొరేషన్‌కు పేద, మధ్య తరగతి జనం పన్నులు దాదాపుగా చెల్లిస్తున్నారు. పెద్ద వ్యాపారవేత్తలు, కార్పొరేట్ స్కూల్స్, పాఠశాలలు , భారీ భవన యజమానులు మాత్రం కోట్ల రూపాయలు పన్నులు ఎగవేసినట్లు తెలుస్తోంది. దీనిని వసూళ్లు చేసుకోకుండా సాధారణ జనాన్ని భయపెట్టి పన్నులు వసూళ్లు చేయాలని చూస్తున్నారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్‌కు బడాబాబులు పన్నులు కట్టకుండా సున్నం పూస్తున్నారు. ప్రతి ఆర్నెల్లకోసారి కార్పొరేషన్ వివిధ రకాల పన్నులు వసూలు చేసుకుంటుంది. ఆస్తి, ఇంటి, ఖాళీ స్థలాలు, కుళాయి, భవన నిర్మాణాలు అనదపు కట్టడాలకు కార్పొరేషన్ పన్నుల వసూళ్ల చేస్తుంది. ప్రజలకు మంచినీరు, రోడ్లు, డ్రెయినేజీ, వీధిదీపాలు, పాఠశాలలతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించి పన్నులు వసూళ్ల చేస్తారు. నెల్లూరు నగరంలో ఇటీవల వరకు నగర శివారు ప్రాంతాలు, మురికివాడలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. 2019 ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి పి. నారాయణ నగరంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయించారు. సైడ్ కాలువల నిర్మాణం చేయకుండా ఎండ్ టు ఎండ్ రోడ్లు వేశారు. అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు లేవు. నగరంలోని బడాబాబులు నివాసముండే మాగుంట లేవుట్, బాలాజీనగర్, సంతపేట, ఎస్‌పి కార్యాలయం, చిల్డ్రన్స్‌పార్కు రోడ్లు తదితర ప్రాంతాల్లో ఒకటికి రెండుసార్లు రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ప్రతేడాది మున్సిపల్ అధికారులు ప్రజల నుంచి పన్నులు వసూళ్లు చేస్తున్నారు. సామాన్య జనం భయపడి కొంత మేర పన్నులు చెల్లిస్తున్నారు.రాజకీయ పలుకుబడి, అర్థ బలం ఉన్న వ్యక్తులు మాత్రం పన్నులు చెల్లిచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలున్నాయి..

రూ.200 కోట్ల బకాయిలు..!

నెల్లూరు కార్పొరేషన్‌లో సుమారు రూ.200 కోట్ల బకాయిలున్నట్లు సమాచారం. ఇందులో పాత బకాయిలు రూ.100 కోట్లు, ప్రస్తుతం రూ. 100 కోట్లు ఉన్నాయి. సంవత్సరాల తరబడి కొందరు బడా వ్యక్తులు కార్పొరేషన్‌కు పన్నులు చెల్లించడం లేదు. ఆస్తి, కుళాయి, ఖాళీ స్థలాలు, పన్నులు చెల్లించకుండా ఉన్నారు. వీరిపై ఇప్పటి వరకు కార్పొరేషన్ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఒక్క సంస్థ, వ్యక్తులు లక్షల్లో బకాయిలున్నట్లు తెలిసింది. నెల్లూరు రూరల్ పరిధిలో గొలగమూడి రోడ్డులో ఓ ఇంటర్ నేషనల్ పాఠశాల సుమారు రూ.25 లక్షలు , కనుపర్తిపాడులోని ఓ ఇంజినీరింగ్ కళాశాల రూ.20 లక్షలు, నెల్లూరు నగరంలోని అనేక హోటళ్లు, పెద్ద పెద్ద భవనాల యజమానులు, బడాబాబులు రూ.10 నుంచి రూ.25 లక్షల వరకు పన్నులు బకాయిలున్నట్లు తెలిసింది. వీరి నుంచి పన్నులు సకాలంలో తీసుకుంటేనే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు ఆ పని అధికారులు ఎందుకు చేయలేక పోయారో చెప్పాల్సి ఉంది. కొందరు మున్సిపల్ అధికారులకు పన్నులు కట్టించుకోడానికి వెళితే రాజకీయ నేతలు అడ్డంపడి రక్షిస్తున్నారనే విమర్శలున్నాయి. బాడా బాబుల వద్ద పన్నులు కట్టించుకుంటేనే అభివృద్ధి సాధ్యం. ఇప్పటి వరకు కళ్లమూసుకున్న పాలకులు, అధికారులు ఇప్పుడు ఒక్కసారిగా సామాన్య, మధ్యతరగతి జనంపై పడి పన్నులు వసూళ్ల చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.. దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు..

సామాన్యులను భయపెడుతారా..?

మంత్రి డాక్టర్. పి.నారాయణ కార్పొరేషన్ అధికారులను హడలెత్తిస్తున్నారు. పన్నులు రివిజన్ చేసి వసూళ్ల వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో కార్పొరేషన్ పరిధిలో సచివాలయ అడ్మిన్, వార్డు ప్లానింగ్, ఆమెనిటీస్, విఆర్ఒ, కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు విధులకే వార్డుల్లో తిరుగుతున్నారు. అడ్మిన్ కార్యదర్శులు ఆస్తి పన్నుల, భవన నిర్మాణాలు, అదనపు కట్టడాలు గుర్తిస్తున్నారు. అసెస్మెంట్ నెంబర్లు లేకుండా నడుస్తున్న భవనాల వివరాలు స్వీకరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు అనధికార నిర్మాణాలను గుర్తిస్తున్నారు. ఆమెనిటీస్ కార్యదర్శులు అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకొస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శులు ఖాళీ స్థలాలను గుర్తించి వేకంట్ ల్యాండ్ పన్నులు విధిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి , వివరాలు తీసుకొని సచివాలయాలలో నగర పాలక సంస్థ నుంచి కేటాయించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల సహకారంతో ఆన్లైన్లో వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రాపర్టీ టాక్స్ రివిజన్ విధానం ద్వార ఆర్ఒలు, ఆర్ఐ లు, ఇంజినీరింగ్ విభాగం డి.ఈలు, ఏ.ఈలు, పట్టణ ప్రణాళిక విభాగం టి.పి.ఒలు, ఏ.సీ.పి, డి.సి.పి లు పని చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని చూసి సామాన్య, మధ్యతరగతి జనంపై పన్నుల భారం మోపుతున్నారని అర్థమౌతుంది. కార్పొరేషన్‌కు ఉన్న బకాయిలు వసూళ్లు చేసుకోవచ్చు. మంత్రి వ్యవహారశైలీ సామాన్యులను భయపెట్టేలా కనిపిస్తోంది.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బాల్య వివాహాలను అరికట్టాలి

నెల్లూరు :సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన "బాల్య వివాహాల ముక్తి భారత్" కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వా ములు కావాలని ఐసిడిసిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ పిలుపునిచ్చారు. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల ముక్తిభారత్ ప్రచార ప్రారంభ కార్యక్రమం వర్చువల్‌గాగా నిర్వహిం చారు. కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి అన్‌పూర్ణదేవి, సహాయమంత్రి సావిత్రిఠాకూర్ బాల్యవివాహాలను అరి కట్టేందుకు, బాలికా విద్య ప్రోత్సాహానికి కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఇక్కడి కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లాస్థాయి అధికారులు, విద్యార్థులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు డిఆర్ఓ ఉదయ భాస్కర్ రావు, బాలల సంరక్షణ అధికారి సురేష్, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నాగరాజకుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు

వెంకటాద్రిపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరుగుతున్న అంగనవాడీ కేంద్రాన్ని ఎంఇఒ సుబ్బారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్త స్వాతి, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు

కాపాడిన పోర్టు సిబ్బంది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సముద్రంలో చేపల వేటకు వెళ్లి సాంకేతిక సమస్య తలె త్తడంతో ప్రమాదానికి గురైన తొమ్మిది మంది మత్య కారులను ఆదాని కృష్ణపట్నం పోర్టు సిబ్బంది రక్షించిన సం ఘటన ఇది. వివరాలు ఇలా వున్నా యి. కృష్ణపట్నం మోనపాలెం వద్ద ఇంజిన్ గేర్ బాక్స్‌లో సమస్య కారణం గా పడవ చెడిపోవడంతో తొమ్మిది మంది మత్స్యకారులు సముద్రంలో చిక్కుకున్నారు. ఈ సమాచారం తెలు సుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వ ర్ ఐఏఎస్ అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జగదీష్ ప టేల్‌ను సంప్రదించి మత్స్యకారులు రక్షించాలని కోరారు. డిజి షిప్పింగ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తక్షణమే రక్షించా ల్సిందిగా పోర్ట్ అధికారులను కోరారు. సము ద్రంలో వాయుగుండం కారణంగా బలమైన గాలులు ఉ న్నప్పటికీ, సుశిక్షితులై ఆదాని మెరైన్ బృందం, అత్యాధుని కటగ్ బోట్ డాల్ 36తో, మత్సకారుల పడవతో పాటు మత్స్యకారులను గుర్తించి రక్షించారు. ఓడరేవు పరిమితి వెలుపల కార్యకలాపాలు నిర్వహించేందుకు డీజీ షిప్పింగ్ అ నుమతి ఇచ్చినప్పుడు, సీన్‌లో కమాండర్ కెప్టెన్ బిభు సాహూతో పాటు పైలట్ కెప్టెన్ ఉపేంద్ర, సె క్యూర్టీ హెడ్ మేజర్ వెంకటేష్ భాస్కర్ టగ్ మాస్టర్ బ్రిజేష్ తన సిబ్బందితో కలిసి ఛాలెంజింగ్‌లో పాల్గొన్న సిబ్బంది అందరికీ భద్రత కల్పించారు. వాతావ రణ పరిస్థితులు. చీకటిలో దాదాపు 12 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించి సురక్షితంగా వారిని ఒ డ్డుకు చేర్చడం జరిగింది. రెస్క్యూ ఆపరేషన్‌ను హెడ్ మెరైన్ కెప్టెన్ రజత్ గార్గ్ సమన్వయం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయంకు అందించడంతోపాటు ఎంహెచ్ఏ, సీఎంఓ, ఏడి, జేడీ ఫిషరీస్, డీజీ షిప్పింగ్‌లు దగ్గరుండి పర్యవే క్షించారు. అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జగదీష్ పటేల్, సిఓఓ రాజన్‌బాబు, రెస్క్యూ ఆపరేషన్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఎకెపిఎల్ వైద్య బృందం మత్స్యకారులను పరీక్షించి మత్స్యకారులు విశ్రాంతి తీసుకోవడానికి వసతులతోపాటు ఆహారం ఏర్పాటు చేశారు. 9 మంది మత్స్యకారుల ప్రాణాలను కాపాడి నందుకు ఏ కేపీఎల్ జిల్లా పరిపాలన, డీజీ షిప్పింగ్, ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి ప్రశంసలు అందుకుంది.

పోర్టు సిబ్బందిని కాపాడిన పోర్టు సిబ్బంది

ఖాళీ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

నెల్లూరు : వేంకటేశ్వరపురం ఫేజ్ -1 టిడ్కో కాలనీలో ఖాళీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఎపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ హెచ్చరించారు. టిడ్కో కాలనీ సమీపంలో ఖాళీ స్థలాలను ఆక్రమించి వివిధ మతాలకు చెందిన ప్రార్థనా స్థలములను అనుమతి లేకుండా నిర్మాణములు చేపట్టిన విషయమై వార్తా పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణమే ఆక్రమణలను తొలగించారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు

నగరవ్యాప్తంగా నిర్వహణలో లేని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజ మానులకు నోటీసులు జారీ చేయాలని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక హరనాథపురంలోని 4వ వీధిలో డాక్టర్ బుధవారం పర్యటించారు. నిర్వహణలో లేని స్థలాలలో వర్షపునీరు చేరిపోయి దోమలుపెరిగేందుకు ఆస్కారం ఉన్న నేపథ్యంలో వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్పొరేటర్ అశోక్, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటిపారుదల శాఖ , విద్యుత్ శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులతో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, తాగు నీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ముందుగా మండల, పంచాయతీలో గల నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన రోడ్లు, కాలువలు, స్మశాన వాటికల అభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులకు రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఎమ్మార్పీ ధరకు మాత్రమే వ్యాపారస్తులు ఎరువులను రైతులకు విక్రయించేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కషి చేస్తున్నారన్నారు. కార్యాలయానికి వచ్చిన ఎంఎల్ఎకు ఎంపిపి ఇంటూరి సుశీల , ఎంపిడిఒ రత్న జ్యోతి , అధికారులు ఎంఎల్‌ను సత్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు స్వాగతం పలుకుతున్న ఎంపిపి,ఎంపిడిఒ

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో బుధవారం నవంబర్ నెలకు సంబంధించిన హౌస్ సిస్టమ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలన్నారు. క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవాలన్నారు. నవంబర్ నెలలో గెలిచిన రెడ్ హౌస్ పిల్లల్ని అభినందించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు గారు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు గారు, బి నరేంద్ర బాబు గారు, పాఠశాల డీన్,ప్రిన్సిపాల్స్ ఉన్నారు.

హౌస్ సిస్టమ్‌లో విద్యార్థులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఐసిడిఎస్ కార్యాలయంలో లోక్ అదాలత్ బుధవారం జరిగింది.కోర్టు వారు బాల్యవివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం ఫోక్సో చట్టం కింద నేరమన్నారు. 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు వివాహం చేస్తే శారీరక పరిపక్వత ఉండదని తెలిపారు. ఎజిపి కె హరి కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది బి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది సులోచన, సిడిపిఓ శారద, సూపర్వైజర్ ప్రభావతి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని వెంకటాద్రిపాలెం మండల పరిషత్ ప్రాథమిక జనరల్ పాఠశాలలో విద్యార్థులందరికీ అంగన్ వాడీ కార్యకర్త మేకల స్వాతి వాటర్ బాటిళ్లను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. వాటిని మండల విద్యాశాఖాధికారి కె సుబ్బారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని వాటర్ బాటిళ్లను పంపిణీ చేయడం సంతోషకర మన్నారు. వాటర్ బాటిల్స్ అందించిన దాత స్వాతి ని ఆయన అభినందించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు జి. వెంకటరావు, సహ ఉపాధ్యాయులు పి శారదా దేవి, వివి ప్రమీల ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం పరిధిలోని చేమిడిది పాడు గ్రామ సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణం కోసం గుడ్లూరు గ్రామానికి చెందిన చలువాది సుబ్బారావు ,ధర్మపత్ని రంజిత కుటుంబ సభ్యులు రూ.10,116/-విరాళాన్ని అందజేశారు.ఆలయ నిర్మాణ సభ్యులు ఆలూరి హనుమంతరావుకు అందజేశారు.

విద్యారంగ సమస్యలపై స్పష్టత ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ స్థానిక రామచంద్ర రెడ్డి భవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు .ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇప్పటివరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిం చిందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. విద్యారంగ సమస్యలపై కార్యచరణ రూపొందించుకొని పోరాటాలు చేస్తామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు విద్యా వ్యవస్థ దీవెన బకాయలు రూ.3480 కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టిక్కెట్లు ఇస్తామని వేధిస్తున్నాయన్నారు.ఉన్నత విద్యా మండలి చైర్మన్ పోస్టును భర్తీ చేసి తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విసి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు వెన్ను.నరేంద్ర, మెండా.శ్రీహర్ష, నగర నాయకులు జీవన్, శివ,పవన్,విష్ణు,యశ్వంత్, ఇందుకూరు పేట మండల కార్యదర్శి ప్రశాంత్, బాలాజీ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్

కార్పొరేషన్ స్థలం ఆక్రమణ..!

అధికారులు మొద్దు నిద్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కార్పొరేషన్ పరిధిలో నగరం నడిబొడ్డున ఖరీదైన స్థలం రోజు రోజు ఆక్రమణలకు గురవుతోంది. నిత్యం జనం తిరిగే ప్రాంతంలో బహిరంగంగా ఆక్రమణ చేస్తున్నా కార్పొరేషన్ అధికారులు మొద్దునిద్ర పోతున్నారు. నిరుపేదలు బతకలేక రోడ్డుపక్కన చెక్కబండి పెట్టుకున్నా, పూల బుట్ట పెట్టుకున్నా నిబంధనలు చెప్పే పోలీసులు, కార్పొరేషన్ అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదో అర్థం కావడం లేదు. నగరంలోని మాగుంట లేవుట్‌లోని ఎన్‌టిఆర్ పార్కు వద్ద స్థలం అత్యంత ఖరీదుగా ఉంది. ఇక్కడ ఒక్క అంకణం సుమారు రూ. 15 నుండి రూ.20 లక్షలు ధర పలుకుతోంది. పార్కును ఆనుకొని పంజాబీ డాబా ఎదురుగా మున్సిపల్ కార్పొరేషన్ స్థలం ఉంది. కొద్ది రోజుల క్రితం రెండు అంకణాలు స్థలం అక్రమించి విజయమిల్క్ ప్రోడక్ట్ పేరుతో దుకాణం వెలసింది. విజయ డెయిరీ వారు వెళ్లిన వెంటనే అక్కడ మరొకరు దుకాణం పెట్టారు. ఇటీవల దాని పక్కన శ్రీ విఘ్నేశ్వరజ్యూస్ పేరుతో మరో రెండు అంకణాలు ఆక్రమించారు. వ్యాపారాం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రి మరో రెండు అంకణాల్లో దుకాణం వెలసింది. ఇందులో కూరగాయాల వ్యాపారం మొదలు పెట్టారు. ఒక్కో దుకాణం పెట్టిన స్థలం రూ.20 నుంచి రూ. 30 లక్షలు ఉంటాయని తెలుస్తోంది. ఒకరి తరువాత ఒకరు మున్సిపల్ స్థలం ఆక్రమించి దుకాణాలు పెడుతున్నా కార్పొరేషన్ అదికారులు కన్నెత్తి చూడడం లేదు. ఇలాగే కొనసాగితే మరి కొద్ది రోజుల్లో ఇక్కడ మరో పది దుకాణాలు వెలిసినా ఆశ్చర్యపోవనవసరం లేదు. అధికారులు స్పందించి కార్పొరేషన్ స్థలం కాపాడుకుంటే ఇక్కడ పార్కింగ్‌కు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఏం చేస్తారో చూడాలి..

మాగుంట లేవుట్‌లో ఆక్రమణ చేసి దుకాణాలు ఏర్పాటు చేసిన దృశ్యం

సిఎం చంద్రబాబును కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : సిఎం కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఇంటూరి నాగేశ్వరరావు నియో జకవర్గంలోని పలు సమస్యలను వినతిపత్ర ద్వారా తెలియజేశారు.. కందుకూరు పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటం వల్ల నార్త్ బైపాస్ ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణానికి నార్త్ బైపాస్ సమస్య దీర్ఘకాలికంగాపెండింగ్‌లో ఉందన్నారు. దీనిని ఏర్పాటు చేయటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతా యన్నారు..రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పొడగింపు, హార్టికల్చర్ కాలేజీ నిర్మాణం గతంలో టిడిపి ప్రభుత్వంలో ప్రతిపాదిం చారనినాగేశ్వరావు ముఖ్యమంత్రికి తెలిపారు. రామతీర్థం జలాలను రూరల్ మండలం గామాల ప్రజలకు నీటి సరఫరా చేయటం వంటి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కషి చేయాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాటు చేయనున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్)ను రామాయపట్నం వద్దనే ఏర్పాటు చేయాలని, తద్వారా కందుకూరు నియో జకవర్గ అభివద్ధికి దోహదపడినట్లు అవుతుందని తెలిపారు.

సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'..!

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని కొండముడుసుపాలెం, కంచరగుంట గ్రామాల్లో మండల వ్యవసా యాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రాము మాట్లాడుతూ ప్రస్తుతం రెండు గ్రామాల్లో వరి రకం కెఎన్ఎం1638 నాట్లు వేసుకునేందుకు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారని, వారు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు.. పశు వైద్యాధికారి డాక్టర్ వై..చెన్న కేశవులు, ప్రకతి వ్యవసాయ మోడల్ మేకర్ పి మాధవ మాట్లాడారు. మార్కెటింగు సూపర్ వైజర్ షేక్ ఖాసిం, కొండముడుసుపాలెం గ్రామ ఉద్యాన సహాయకులు ఎల్.రమాదేవి, కంచరగుంట గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శరత్ కుమార్, కొండముడుసుపాలెం పశు వైద్య సహాయకులు ఎ.శోభన్ బాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి సుశీల, కొండముడుసుపాలెం ఉప సర్పంచ్ పొడపాటి మహేష్ ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని మొగిలిచర్ల,ముత్యాలపాడు రైతు సేవ కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు వ్యవసాయ సహాయ సంచకురాలు అనసూయ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ అధికారి టి అబ్రహం లింకన్ పంట బీమా పథకాలను గురించి వివరించారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రవణమ్మ గ్రామ వ్యవసాయం సహా యకులు టి దీప,ప్రేమ్ బాబు వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ అనిల్ పాల్గొన్నారు.

పజాశక్తి -గుడ్లూరు :మండలంలోని దారకనిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ ఉద్యాన /వ్యవసాయ సహాయకులు హరి కష్ణ , అనీల్ ఉన్నారు.

హిజ్రాల లీడర్ హాసిని దారుణ హత్య

వర్గ పోరే కారణమా..?

ప్రజాశక్తి-కొడవలూరు :నెల్లూరు జిల్లా హిజ్రా నాయకురాలు హాసిని మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దారుణంగా కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు కొడవలూరు ఎస్ఐ కోటిరెడ్డి బుధవారం తెలిపారు. వివరాలమేరకు.. విడవలూరు మండలం, పార్లపల్లి మహాలక్ష్మమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించుకుని కారులో ఇంటికి బయలుదేరింది. కొడవలూరు మండలం, టపాతోపు అండర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి అటాక్ చేసి కత్తులతో పొడిచారు. ఆమెతో ఉన్న ముగ్గురు హిజ్రాలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు హాసినిని 108 నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆమె మృతిచెందింది..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటిరెడ్డి చెప్పారు. మృతురాలికి చిత్తూరు, నెల్లూరు జిల్లాలోని హిజ్రాలు పై పట్టు ఉంది.దీంతో హిజ్రాల నాయకురాలుగా ఆధిపత్యం చలాయిస్తున్నారని, అది గిట్టని వారే ఈ హత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. హాసిని హత్యతో హిజ్రాల్లో ఆందోళన నెలకొంది.



హాసిని (ఫైల్)

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు డిపోలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై న రెండో రోజు మంగళవారం డిపో అధ్యక్షుడు ఎం మహేష్ అధ్యక్షత న ధర్నా నిర్వహించారు. డిపో కార్యదర్శి ఎమ్.ఎస్. ఎన్. రాజు మాట్లాడారు. డిపోలో డ్రైవర్లు, కండక్టర్ల డ్యూటీ చార్టులు వేసి 3 అయినందున కొత్తగా డ్యూటీ చార్టులు వేయాలన్నారు.ఆర్‌టిసి ఆదాయానికి గండి కొండుతున్న అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. రీజినల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ బాబు రావు మాట్లాడారు. డిపో అధ్యక్షుడు మహేష్,డిపో కార్యదర్శి ఎమ్. ఎస్. ఎన్. రాజు,రీజియన్ నాయకులు డివై కొండలు, సిహెచ్ బాబురావు, సదానందం ,గ్యారేజ్ నాయకులు రహంతుల్లా, స్వామి, రవి, సుబ్బారావు,డిపోకమిటి ట్రెజరర్ వెంకటేశ్వర్లు,మహిళా నాయకులు విజయలక్ష్మి,ఉమాదేవి, మోహన్ రావు, వై.మాధవ రావు,మల్లిఖార్జున,ఎం.కొండల్ రావు,సిహెచ్ కష్ణ, హరికష్ణ,డి కష్ణ,టి మాధవ రావు ఉన్నారు.

ధర్నా చేస్తున్న ఇయు నాయకులు

కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి -నెల్లూరు :అర్హులందరికీ కుల, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లను త్వరితగతంగా మంజూరు చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ ఎఒను కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. షేక్ మున్న మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు 30వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని సూచించిందన్నారు. దరఖాస్తుదారులు రేషన్, ఆధార్ , కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జత చేసి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచిం చిందన్నారు. సమస్యపై విఆర్‌ఒలు స్పందించకపోవడంతో పేదలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. తహశీల్దార్ స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు

మోచర్లలో ఆధార్ క్యాంప్

గుడ్లూరు రూరల్: మండలంలోని మోచర్ల గ్రామంలో స్పెషల్ ఆధార్ సెంటర్లో 20 మందికి ఆధార్ కార్డులకు పేర్లు నమోదు చేశారు. మోచర్ల గ్రామ పంచాయతి సెక్రటరీ మార్టిన్ లూథర్ భూపతి . డిజిటల్ అసిస్టెంట్ హరినాథ్ పాల్గొన్నారు.

ఆధార్ క్యాంప్‌కు వచ్చిన జనం

ఆర్థికసాయం అందజేస్తున్న డాక్టర్ ప్రణీత్

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు శ్రీ వెంకటేశ్వర్లు ప్రజా వైద్యశాల ఎమ్‌డి, డాక్టర్ ఇంజన్ దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ మరోమారు తన ఔదార్యం చాటుకున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన షానవాజ్ ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్నారని మీడియాలో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. బుధవారం షానవాజ్ ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తమ డాక్టర్ దింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా షానవాజ్‌కు ఆక్సిజన్ కన్వర్టర్, రెండు నెలలకు సరిపడా మందులతో పాటు రూ.10 వేలు ఆర్థిక సహకారం అందించారు. భవిష్యత్తులో ఏదైనా అవసరమైతే తమ ట్రస్ట్ ద్వారా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనవెంట ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక యువత రహీమ్, మున్నా, వసీమ్ ఉన్నారు.

రాజ్యాంగ దినోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-కావలి

వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 75వ రాజ్యాంగ దినోత్సవ సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో ఎస్.ఎం.సి. చైర్మన్ వై.కల్యాణ్ అధ్యక్షతన 18వ వార్డు ఇన్‌ఛార్జ్ శానం హరి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు హక్కులు రాజ్యాంగ ముసాయిదా రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషిని తెలియజేశారు. ఎన్‌సిసి అధికారి టి.కొండారెడ్డి తెలుగు బోధకులు వై.రజని ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. 23, 25 తేదీలలో సీనియర్ విభాగంలో రాజ్యాంగ రచన క్రమంపై జూనియర్ విభాగంలో అంబేద్కర్ గుర్చి అంశాలపై వ్యాసరచన పోటీలు రాజ్యాంగంలో వచ్చిన మార్పులు పై వక్తృత్వ పోటీ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య భారతి ఔన్నత్యం, పరిరక్షణ, బాధ్యతలు, హక్కులపై డిబేట్, ద్విభాషలపై పోటీ, క్విజ్, పాటల పోటీ, డ్యాన్స్ పోటీలు షేక్ సాబీరా, కె.విజయలక్ష్మి, బి.శాంతకుమారి, బి.శర్వాణి, బి.సుమన, ఎ.శ్రీలక్ష్మి కె.ఏసురత్నం కెవిస్ అంజాద్ అలీ పర్యవేక్షణలో నిర్వహించారు. 62మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి కెవిస్.అంజాద్ అలీ తన సొంత నిధులతో బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు, షేక్ రఫీ, ఎస్.వి.దుర్గప్రసాద్, ఐ.శ్రీనివాసులు, గౌరిశంకర్, కమిటీ సభ్యులు షేక్.కరిముల్లా తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రేన్స్ వర్సిటీతో 'ఆర్ఎస్ఆర్' ఒప్పందం

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం శిక్షణ, ఉపాధికి సంబంధించి కీలక ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖ ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సంస్థ క్రేన్స్ వర్సిటీ బెంగళూరు వారితో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో విఎల్ఎస్ఐ, ఎంబిడెట్ సిస్టమ్స్, ఐఒటిలో అత్యాధునిక శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవగాహన ఎంఒయు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒప్పందంతో క్రేన్స్ వర్సిటీ లాంటి ప్రముఖ సంస్థతో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక రంగాలలో శిక్షణకు, బహుళ జాతి సంస్థల్లో ఉపాధికి ఒక మార్గం ఏర్పరిచినట్లు అయిందని తెలిపారు. కార్యక్రమంలో క్రేన్స్ వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ అర్పిత మిత్ర, కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, ఇసిఇ విభాగాధిపతి వి.సునీల్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఖాదర్‌పూర్‌లో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు అన్నవరపు నారాయణ రెడ్డి, శ్రీకాంత్ గ్రామంలో తిరుగుతూ పండుగలా సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా విద్యావంతులైన యువత మహిళలు ఉత్సహం చూపుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం ఉన్న వారికి పార్టీ రూ.5లక్షల ప్రమాద బీమాతో పాటుగా ఆ కుటుంబానికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలన్నారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు మురళీ ప్రసాద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు



ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్త జాబ్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఎపిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డ్ పొందే అవకాశం ఉందన్నారు. అలాగే వివాహం జరిగి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లినవారు, మరణించిన వారు పేర్లను తొలగించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో సిబ్బంది చేస్తున్న సర్వేను సహరించి గ్రామంలో లేని వారు మరణించిన వారు పెర్లనూతొలగించి అర్హులైన లబ్ధిదారులు జాబ్ కార్డు పొందాలన్నారు.

30న పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

30వ తేదీ శనివారం నాడే ఎన్‌టిఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సెలవుదినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణీకి సిద్ధమయ్యారన్నారు. ఉదయగిరి మండలంలో మొత్తం 4839 పెన్షన్లకు గానూ 2 కోట్ల 12 లక్షల 32 వేల 500 రూపాయలను నగదు రూపంలో లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. అబ్ధిదారులు సిబ్బందికి అందుబాటులో ఉంటూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎరువుల కొరతతో బ్లాక్‌లో అమ్మకాలు..

- కొరత ఏర్పడిన యూరియా

- అధిక ధరలకి విక్రయిస్తున్న ఎరువులు

- అత్యంత కీలకమైన యూరియానే రైతు అదికంగా వాడుతారు

ప్రజాశక్తి-కందుకూరు

తీవ్ర ఎరువుల కొరతతో చీకటి బజారు చెలరేగింది. ఎరువులు పెద్దపెట్టున పెరిగాయి. గరిష్ట చిల్లర ధరలకు మించి ఎరువులు విక్రయిస్తున్నారు. వ్యవసాయ శాఖ కందుకూరు సబ్ డివిజన్‌లో వరి ,పొగాకు, మామిడి తోటల సాగు ప్రధానమైంది. వరినాట్లు పొగాకు నాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మామిడి తోటలకు కూడా ఎరువుల అవసరం ఇప్పుడు చాలా ఉంది. పూతలు వచ్చే సమయానికి ఒక నెల నుంచి మూడు నెలల లోపు మామిడి తోటలకు రైతులు ఎరువులు వేస్తారు. వ్యవసాయానికి అవసరమైన ఎరువులలో యూరియా, డై అమోనియం ఫాస్ఫేట్ ముఖ్యమైనవి. డై అమోనియం ఫాస్ఫేట్‌కు ప్రత్యామ్నాయ ఎరువులు ఉన్నప్పటికీ రైతులు ఆ ఎరువులు వినియోగించడమే అలవాటుగా మారింది. యూరియా ఎరువును రైతులు కనీసం మూడుసార్లు వేస్తారు. పొగాకు, మిరప వంటి పేర్లలో యూరియాను రైతులు పలుమార్లు వినియోగిస్తారు. ఇంతటి కీలకమైన యూరియా ఎరువు నెల రోజులుగా కొరత ఏర్పడింది. కారణం ఏమిటో తెలియదు కానీ ఎరువుల కంపెనీ నుంచి యూరియా సరఫరా తగ్గింది. దాంతో టోకు వ్యాపారాలు యూరియా ధరలు పెంచి వేశారు. సహజంగానే ఎరువుల దుకాణాల యజమానులు కూడా యూరియా ధరలు పెంచారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 45 కిలోల యూరియా బస్తా గరిష్ట చిల్లర ధర 266రూపాయల 50 పైసలు కానీ కందుకూరు సబ్ డివిజన్‌లో బస్తా యూరియాను రూ.340 నుంచి రూ.350లకు విక్రయిస్తున్నారు. టోకు వ్యాపారులే అక్రమంగా ధరలు పెంచడంతో ఎరువుల దుకాణాలు కూడా యూరియా ధరలను పెంచక తప్పడం లేదు. వాస్తవానికి గత ఎనిమిదేళ్లుగా గరిష్ట చిల్లర ధరకు యూరియాను విక్రయించడం లేదు. గతంలో ఉన్నతాధికారులు గరిష్ట చిల్లర ధరకు యూరియాను విక్రయింపజేయడానికి టోకు వ్యాపారులతో చర్చలు జరిపినప్పటికీ ఫలితం కనిపించలేదు. ఎరువుల కంపెనీలే తమకు నిబంధనలకు మించిన ధరకు యూరియాని సరఫరా చేస్తుండడంతో తామేమి చేయలేక పోతున్నామని టోకు వ్యాపారాలు ఇన్నేళ్లుగా అధిక ధరలకు విక్రయిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ధరలు అధికమైనప్పటికీ తగినంత యూరియా రైతులకు లభిస్తుందా అంటే అదీ లేదు. ఎరువులను టోకు వ్యాపారులు మరీ తక్కువ మోతాదులోనే యూరియాను విక్రయిస్తున్నారు. దాంతో రైతులు యూరియా నత్రజని కలిసి ఉన్న మిశ్రమ ఎడవులను కొనుగోలు చేయాల్సి వస్తుంది. విడి ఎరువులతో పోలిస్తే మిశ్రమ ఎరువుల ధరలు చాలా ఎక్కువ. పోషకల శాతం తక్కువైన మిశ్రమ ఎరువులను కూడా దుకాణాలు గరిష్ట చిల్లర ధరలకు మించి రూ.50 అధిక ధరలకు అమ్ముతున్నారు. మ్యూరెట్ ఆఫ్ పొటాషియం ధర కూడా ఇంతకంటే రూ.50 అదనంగా అమ్ముతున్నారు. మ్యూరెట్ ఆఫ్ పొటాస్ గరిష్ట చిల్లర ధర 1550 రూపాయలు కాగా ఎరువుల దుకాణ యజమానులు బస్తాకు 50 నుంచి రూ.100 అధిక ధరకు విక్రయిస్తున్నారు. ధరల నియంత్రణకు వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాల తనిఖీ చేయడమేకాక వ్యాపారులతో సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు.

మాట్లాడుతున్న కెనరాబ్యాంక్ మేనేజర్ వెంకటేష్

పిఎం స్వానిధి రుణాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చిరు వ్యాపారులు ప్రధాని స్వనిధి రుణాలు తీసుకుని వ్యాపారాన్ని పెంచుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ వెంకటేష్, మెప్మా టిఎంసి మాధవి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఎసిఎస్ఆర్ కాలనీలో చిరువ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చిరువ్యాపారుల అభివృద్ధి కోసం పిఎం స్వనిధి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రుణాలు మొదటి విడత రూ.10వేలు, రెండో విడత రూ.20వేలు, మూడో విడత రూ.50వేలు రుణాలు అందిస్తామని తెలిపారు. ఈ రుణాల ద్వారా వ్యాపారస్తులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. పిఎం స్వానిధి పథకం ద్వారా లబ్ధి పొందిన వారికి 8రకాల స్కీమ్స్ కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నవంబర్ 18వ తేదీ నుంచి డిసెంబర్ 2 వరకు అన్ని వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మెప్మా ఆర్‌పిలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

విజేత జట్టుకు కప్ అందజేసిన దృశ్యం

ముగిసిన ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి

స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్‌లో రెండవరోజు అయిన బుధవారం జరిగిన టోర్నమెంట్స్ హోరాహోరీ పోటీల్లో వాలీబాల్ విజేతగా జవహర్ భారతి జట్టు, రన్నర్స్‌గా కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలు విజయం సాధించాయి. బాల్ బ్యాడ్మింటన్ పోటీలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల విన్నర్స్‌గా నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల రన్నర్స్‌గా నిలిచారు. టగ్ ఆఫ్ వార్‌లో నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ విజేతలుగా, రన్నర్స్‌గా వెంకటగిరి విశ్వోదయ డిగ్రీ కళాశాల రన్నర్స్‌గా గెలిచారు. యోగాలో కావలి విక్రమసింహపురి యూనివర్సిటీ కాలేజి జట్టు విజేతలుగా, రన్నర్స్‌గా నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ జట్టు గెలుపొందారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.వీరారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేవూరు మణికంఠ, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, పిడిలు వెంకటేశ్వర్లు, రవి, ప్రవీణ్‌కుమార్, తిరుపాలు, శివ, అజయ్, హమ్‌రాజ్ పాల్గొన్నారు.

పనిచేయని ఎక్స్‌రే ప్లాంట్‌తో అవస్థలు

ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబడిన మెట్ట ప్రాంతమైన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్స్‌రే ప్లాంటు మరమ్మతులకు గురై రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా ఎక్స్‌రే ప్లాంట్ పనిచేయక పోవడంతో వైద్యశాలకు ఎక్స్‌రే కోసం వచ్చే రోగులు బయట ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వస్తుందని పలువురు వాపోయారు. అక్కడి వైద్యులు ఎక్స్‌రే బయటకు పోయి తీసుకురమ్మని చెప్పడంతో వ్యయ ప్రయాసలకోర్చి రోగులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఎక్స్‌రే ప్లాంటును వాడుకలోకి తీసుకురావాలని జిల్లాకు వెనుకబడిన మెట్టప్రాంత వాసులు కోరుతున్నారు.

దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-బిట్రగుంట

వ్యవసాయ మోటార్లను దొంగిలించే గోగుల శామ్యూల్ అరెస్టు చేసి కోర్టుకు పంపించామని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగోలు మండలం సుందరగిరి వారి కండ్రిక గ్రామానికి చెందిన జంగా సుబ్బారెడ్డి తన పొలానికి నీటి పారుదల కోసం ఎస్‌వి పిఎం కెనాల్ కాలువ కట్టపైన ఏర్పాటు చేసి విద్యుత్తు మోటారుని 19వ తేదీ రాత్రి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకు పోయారని, బాధితులు పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో బాగంగా బుధవారం నాగులవరం గ్రామంలో మోటారు దొంగిలించిన నిందితుడు గోగుల శామ్యుల్ కప్పరాల్ల తిప్ప గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోనికి విచారించగా వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు పై కేసులో చోరీ అయిన టెక్స్‌మో కంపెనీకి చెందిన 5 హెచ్‌పి విద్యుత్తు మోటారుతో పాటు జలదంకి గ్రామంలో రెండు 5 హెచ్‌పి విద్యుత్తు మోటార్లు, దగదర్తి గ్రామంలో మూడు 5 హెచ్‌పి విద్యుత్తు మోటార్లు మొత్తం ఆరు మోటార్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దొంగతనానికి సహకరించిన మరక పాల్‌ను కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

హైకోర్టు ఆదేశాల మేరకు, కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ సూచనల మేరకు కావలి జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల శాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్యవివాహాలు, వాటి పరిణామాలు, విద్యాహక్కు చట్టం, నిరక్షరాస్యత, మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే బోధనతో బాలికలు బాగా చదువుకుని, క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎన్.రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులున్నారు.

మా గ్రామానికి రోడ్డు వేయండి సారూ..

- వినూత్న రీతిలో విద్యార్థుల నిరసన

మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంంలోని కోటపాడు గ్రామానికి రోడ్డు వేయాలని గత కొంతకాలం నుండి గ్రామానికి చెందిన విద్యార్థులు మోకాళ్లపై నిలబడి తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసన తెలియజేస్తున్నారు. ఇటీవల వర్షాలకు కోరేయడంతో రోడ్డు బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఎందరో పాలకులు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారు. కానీ ఆ హామీలు నెరవేర్చడం లేదని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఆత్మకూరు ఎంఎల్‌ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఉప ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించారు. మా గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నో పెట్టుకున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో దాదాపు 30 కుటుంబాల నివసిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న సిసిరోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామంలో మెరుగైన వసతులు లేక దాదాపు 20 కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని అన్నారు. కోటపాడు గ్రామం నుండి సుమారు 15మంది విద్యార్థులు మహిమలూరులోని పాఠశాలకు వెళ్లేందుకు బురదమయంగా ఉన్న రోడ్డు అవస్థలు ఎదురుకుంటున్నట్లు. విద్యార్థులు తెలిపారు. ఎవరికైనా అత్యవసర సమయంలో వైద్యం కోసం తరలించాలంటే వారి బాధ వర్ణణాతీతమని ఆవేదం వ్యక్తం చేశారు. పలుమార్లు రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లాము. స్పందనలో వినతులను అందజేశామని, ఎవరూ పట్టించుకోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు తమ గ్రామాన్ని సందర్శించి రోడ్డు వేయాలని వారిని విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.

బాలల అభివృద్ధిపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ హేజసుజన్

బోగోలు మండలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో బుధవారం మహిళా సాధికారత, బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ సాధికార శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేమ సుజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భేటీ బచావో, భేటీ పడావో, బాల్య వివాహాలు అరికట్టడం, బ్యాడ్ టచ్,గుడ్ టచ్, రక్తహీనత, మెన్స్ట్రువల్ హైజెన్ వల్ల లాభాలు, సూచనలు గురించి విద్యార్థులకు తెలియజేశామని అన్నారు. సఖి వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించామని, మహిళలకు, పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్స్ గురించి, 1098, 181, 112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్.పద్మావతి, ఆధ్యాపకులు సిహెచ్.నిర్మల, కె.సునీత, డి.అనపమా, సఖి, వన్‌స్టాప్ సెంటర్ నుంచి లీగల్ ఎన్.ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ టి.కమల, కేస్ వర్కర్, జి.సాధన, ఐసిడిఎస్సి, సిడిపిఒ, కె.సౌజన్య, సూపర్‌వైజర్ కె.కోటేశ్వరమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యప్రణాళికను సకాలంలో పూర్తిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ తోట శ్రీనివాసులు

పాఠ్య ప్రణాళికను సకాలంలో పూర్తిచేస్తూ ఎప్పటికప్పుడు వర్క్‌బుక్స్ విద్యార్థులతో పూర్తి చేయాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుదవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్థానిక నార్త్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల తెలుగు, గణిత విషయ సామర్థ్యాలను పరిశీలిస్తూ తెలుగు విషయంలో విద్యార్థులు రాగయుక్తంగా పద్యాలు పాడే విధంగా విద్యార్థులను తయారు చేసి గణిత విషయంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థికి వచ్చి ఉండాలని తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సకాలంలో పాఠ్యప్రణాళికను పూర్తి చేస్తూ అన్ని తరగతుల విద్యార్థులు వర్క్‌బుక్స్ పూరించే విధంగా చేయాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడిగి చిరునవ్వుతో వారి సమాధానంతో భోజనం రుచిచూసిన మండల విద్యాశాఖ అధికారి సంతృప్తిగా ఉండటంతో నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌డి.జాఫర్ మొహిదీన్, ఉపాధ్యాయులు సలీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

నేడు మెగా రక్తదానం శిబిరం

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రచయిత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురువు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని బిసి ఐక్యత భవన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద రావు, కల్లగుంట యానాదిరావు తెలిపారు. మొదట ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తామని తెలిపారు. అనంతరం ఏరియా హాస్పిటల్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామని, ఈ రక్తదాన శిబిరంలో వందలాదిమంది యువత పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమానికి బిసి ఎస్‌సి ఎస్‌టి మైనారిటీ నాయకులు, సోదరులు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, బొచ్చు మల్లికార్జున్, టి.మధు పాల్గొన్నారు.

29న జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29 స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ కార్యాలయం, సీడాఫ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్.నారాయణ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 9177824585 నెంబరును సంప్రదించాలన్నారు.

వికలాంగులకు ఉపకరణాలివ్వాలి

ప్రజాశక్తి-కావలి

నిరుపేద దివ్యాంగులకు ఉపకరణాలివ్వాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మండవ వెంకట్రావు జిల్లా కలెక్టర్‌ను ప్రకటనలో కోరారు. ఏటా డిసెంబర్ 3వ తేదీన జరిగే ప్రపంచం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ బోర్డు ద్వారా ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను గుర్తించి, సంబంధిత బోర్డు సంచాలకులు దివ్యంగుల సంక్షేమ సంఘాల ద్వారా చెవిటి మెషిన్‌లు, నడవలేనివారికి కాలిపర్లు, ట్రై సైకిల్లు, మోటార్ సైకిల్లు, వంటి దివ్యాంగుల ఉపకరణాలను మంజూరు చేయాల్సి వుంది కానీ, గత 4 సంవత్సరాలుగా, దివ్యాంగుల బోర్డు ద్వారా ఉపకరణాలు ఇవ్వడం లేదని, సంబంధిత బోర్డు కార్యాలయంలో సంచాలకులను కూడా పోస్ట్ చేయలేదని, అడిగితే సమాధానం చెప్పేవాళ్ళే కరువయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి, దివ్యాంగుల బోర్డు ద్వారా కనీసం దివ్యాంగుల దినోత్సవం రోజైనా వారికీ ఉపకారణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే దివ్యాంగులతో కలసి వెళ్లి, తమ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి, తమ బాధలు చెప్పుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగులు ఆదోని వేంకట రమణయ్య, ప్రళయకావేరి రాజు, షేక్.బాజీ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముదివర్తి గ్రామ సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ

గ్రామాభివృద్ధికి సహకరించండి సారూ..

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శి సహకరించడం లేదని, గ్రామాభివృద్ధికి సహకరించాలని ముదివర్తి సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ అన్నారు. బుధవారం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. గ్రామంలో పంచాయతీ పనులు నిర్వహించి వాటి బిల్లుల కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శి దగ్గరకు ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదని, సర్పంచ్ ఒక దళిత మహిళ అని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులపై సంతకాలు చేయాలంటే రూ.50వేలు చెల్లించాలని లేదంటే చెక్కు పవర్ రద్దు చేయిస్తానని బెదిరిస్తూ హీనంగా చూస్తున్నాడని తెలిపారు. ఇంటి పన్ను చెల్లించాలని గ్రామస్తులు ఎన్నిసార్లు పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగిన అందుబాటులో ఉండడం లేదని, వారంలో రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతూ ఉన్నాడని ఆమె తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.169/24
ఓ.ఎస్. నెం 14/2024

ఏదిరీలు :
తూమాటి వెంకట రమేష్ బాబు - పిటిషనర్/వాది
వర్సెస్
పోలవరపు దేవకీ దేవి
మరియు ఇంకొకరు - రెస్పాండెంట్లు/ డిఫెండెంట్లు

To,
R2) **చీదర్ల వెంకటేశ్వర్లు,** S/o **వెంకటరావు,**
చామదల గ్రామం / పోస్టు, జలదంకి మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈనెంబరున, పిటిషనరు / వాది తరుపున U/Order 39, Rule 1 & 2 read with 151CPC ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే05-12-2024దికి** వాయిదా వేయబడియున్నది. కనుక ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు ఆ రోజు **పగలు 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకొన వలసినది. మీరు రాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
శ్రీ దేవరపల్లి వేణు గోపాల్ రెడ్డి,
శ్రీమతి బందారు శీనమ్మ,
అడ్వకేట్స్
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం.14/2024

ఏదిరీలు :
తూమాటి వెంకట రమేష్ బాబు - వాది
వర్సెస్
పోలవరపు దేవకీ దేవి,
మరియు ఇంకొకరు - ప్రతివాదులు

To,
D2) **చీదర్ల వెంకటేశ్వర్లు,** S/o **వెంకటరావు,**
చామదలగ్రామం / పోస్టు, జలదంకి మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నెంబరున దావా లోని వాది U/Sec-26 Order-7 Rule 1of CPC ప్రకారం మీపై దావా దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే05-12-2024దికి** వాయిదా వేయబడి యున్నది. కనుక ఇందు విషయమైమీకు గల ఆక్షేపణలు ఆ రోజు **పగలు 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకొన వలసినది. మీరు రాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును

ఇట్లు
శ్రీ దేవరపల్లి వేణు గోపాల్ రెడ్డి,
శ్రీమతి బందారు శీనమ్మ,
అడ్వకేట్స్
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మండల సర్వ సభ్య సమావేశం

ఎంపిడిఒ ప్రసన్నకుమారి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలైన బోయిళ్ల పద్మజా రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ ప్రసన్నకుమారి తెలిపారు. ఈ సమావేశంలో విద్య, వైద్య, గృహ నిర్మాణం, వ్యవసాయం, జల వనరులు, తాగునీరు, పారిశుధ్యం, నెడ్ క్యాబ్, ఐసిడిఎస్, ఎంజిఎన్ ర్ఆర్‌ఈజీఎస్ శాఖలపై సమీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ జెడ్‌పిటిసి సభ్యులు పందెల్లపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, డివిజనల్, సబ్ డివిజనల్, మండల, గ్రామస్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులు ఎన్‌సిసికి ఎంపిక

ప్రజాశక్తి-కొడవలూరు :మండలంలోని నార్త్ రాజుపాలెం బుచ్చి క్రాస్ రోడ్డు లోని ఓవెల్ 18 సి . బిఎస్ఇ పాఠశాలలో 8,9 తరగతులు చదువుతున్న 25 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్‌సిసికి ఎంపికైనట్లు కళాశాల వి.వంశీకృష్ణ తెలిపారు. ఎన్‌సిసి అధికారులు మంగళవారం పాఠశాలలో క్యాంపు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అర్హత సాధించిన అభ్యర్థులకు పాఠశాల డైరెక్టర్ ఆర్ .వేణు, సి ఈఓ ప్రమీల, జిఎం మహాదేవ్, డిజి.ఎం.శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జనార్ధన్, ఏజీఎం సునీల్ ఇన్‌ఛార్జ్ ఆంజనేయులు, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

పనితీరును మెరుగుపరుచుకోవాలి.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: పట్టణ సమాఖ్య ఎస్ ఎల్ ఎఫ్ లు పనితీరును మెరుగుపరుచుకోవాలని మెప్మా ఐబి అంకయ్య కోరారు. బుచ్చిరెడ్డిపాలెంలోని మెప్మా కార్యాలయంలో బుధవారం సమైక్యల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్ఎఫ్ ల పనివిధానం మెరుగు పడాలని, సంఘాల ప్రొఫైలింగ్ తప్పులు లేకుండా సభ్యుల డేటా సేకరించి అప్డేట్ చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇప్పటికే నూరు శాతం పూర్తి చేసిన ఆర్పీలు కామేశ్వరి, పద్మలను సత్కరించారు. కార్యక్రమంలో సిఒ నర్మదా, డిఇఒ సుజన, అన్ని ఎస్ఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ ప్రసన్నను కలిసిన కౌన్సిలర్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రివర్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 5వ వార్డు కౌన్సిలర్ షేక్ షాహుల్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ప్రసన్న కుమార్ రెడ్డి నివాస గృహంలో కలిసిన ఆయన పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

టిపి గూడూరులో

విడవలూరులో

కొడవలూరులో

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని వారిని రామతీర్థం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వరి నాటే నారు మడులలో ఐదు సెంట్ల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను నారు పీకే వారం రోజుల ముందు వాడాలి. నారు దశలో వచ్చే కాండం తొలుచు, కాండం పులుసు, ఆకు ముడతల పురుగులను నివారించవచ్చని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జునరావు వి ఏ ఏ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

రైతులు తుపాన్ హెచ్చరిక నేపథ్యంలో వర్షాలు తరువాత నాట్లు వేసుకోవాలని వ్యవసాయ అధికారిణి సిహెచ్ఎస్. లక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం మండలంలోని దామేగుంట, తలమంచి, గుండాలమ్మ పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రైతులకు వరిలో కలుపు నివారణ కు ఉపయోగించే మందుల గురించి తెలియజేశారు. . వరి సాగులో దుక్కి లో వేసుకోవాల్సిన ఎరువుల వివరాలు గురించి తెలియజేశారు. మేలైన సాగు యాజమాన్య పద్ధతులను రైతులు పాటించడంతో ఖర్చు తగ్గించుకోవడమే కాక దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. నీటిని వెంటనే కాలువ ద్వారా నారుమడి నుంచి వరి పొలాల నుంచి తీసివేయాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విస్తరణ అధికారి పి .వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ బి.లిఖిత , ప్రసాద్ విష్ణు ప్రియ, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వెటర్నరీ విలేజ్ అసిస్టెంట్ వెంకయ్య, జెడ్ బి ఎన్ ఎఫ్ స్టాఫ్ రాంప్రసాద్, అనూష పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రస్తుతం తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వరికి సోకే అగ్గి తెగులు విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి సూచించారు. మండలంలోని పోట్లపూడి, వెంకన్నపాలెం గ్రామాలలో బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఎఒ మాట్లాడుతూ వరికి అగ్గి తెగులు సోకితే కార్బన్డిజం మందును 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రబీలో రైతులు తీసుకోవాల్సిన జా గ్రత్తలు, నారుమడులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాట్లు వేసిన పొలంలో రసాయన ఎరువుల యాజమాన్యం త దితర అంశాలు గురించి ఆమె వివరించారు. నీటమునిగిన నారుమడులు త్వరగా పుంజుకోవడానికి 5 సెంట్లు నారుమడికి 1 కిలో యూరియా, 1 కిలో పోటాష్ ఎరువులను పై పాటుగా వేయాలని వ్యవసాయ అధికారి సూచించారు. నాటిన వరి పైరు నీటి మునిగితే పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపా లని రైతులకు తెలిపారు. ప్రస్తుతం త క్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశం ఉన్నందున అగ్గి తెగులు సోకే అవకాశం ఉంటుంది కాబట్టి కార్బన్డిజం మందును నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ పశు సంవర్ధక శాఖ తరపున ఏహెచ్ఎలు, విఎఫ్ఎలు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష , ఝాన్సీ ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు.

సివిల్ కేసులో బెదిరింపులు..

-మంత్రి లోకేష్‌కు గ్రామస్తులు ఫిర్యాదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

భూములకు సంబంధించిన (సివిల్) సమస్యపై బెదిరింపులకు పాల్పడుతూ భయాందోళనకు గురిచేస్తున్న పో లీసుల గురించి గ్రామస్తులు రాష్ట్ర మంత్రి లోకేష్ వద్ద (ప్రజాదర్బార్)లో తమ గోడు వెళ్లబోసుకున్నారు. వివరా ల్లోకి వెళితే...రాపూరు మండలం, రావిగుంటపల్లి గ్రామ పరిధిలో సుమారు 800 ఎకరాల సోష్టికం భూములున్నాయి. ఈ భూములను ఎంతో కాలంగా అదే గ్రా మంలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుపేదలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూవస్తున్నారు. ఇటీవల స్థానికేతరులు ధన బలం, రాజకీయ బలాన్ని ఉపయోగించి దౌర్జన్యంగా ఆ భూములను ఆక్రమంచుకున్నారు. అక్రమణను అడ్డుకున్న గ్రామస్తులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడడమే కాకుండా భూముల్లోకి దిగితే క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తు న్నారు. అంతేకాకుండా ప్రతి రోజూ పోలీసు స్టేషన్ కు వ చ్చి సంతకాలు పెట్టాలని వేధిస్తున్నారు. దాంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు తమకు న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, తహాశీల్దార్‌లకు విజ్ఞప్తి చేశారు. అధికారుల నుంచి ఎటువంటి స్పందన కనిపించక పోవడమే కాకుండా, పోలీసుల వేధింపులు మరింత అధికమయ్యాయి. దాంతో దిక్కుతోచని గ్రామస్తులు బుధవారం ఉండవల్లిలో మంత్రి లోకేష్ ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నా రు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ కలెక్టర్, ఎస్‌పిలకు ఫోన్ చేసి, రావిగుంటపల్లి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆదేశించారు. దాంతో రావిగుంటపల్లి గ్రామస్తులు సంబరపడ్డారు. ఏదేమైనా సివిల్ కేసుల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉర్దూ పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక స్టౌబీడీ కాలనీలోని ఉర్దూ పాఠశాలను ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపార్ ను అన్ని పాఠశాలలో వెంటనే పూర్తి చేయాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, డిసెంబర్ 7న జరిగే మెగా పేరెంట్స్ డేకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు, విద్యార్థులతో కలసి మధ్యాహ్నభోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న దృశ్యం

స్కిల్ డెవలప్‌మెంట్ పై శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కృష్ణపట్నం ఆదాని పోర్టులో స్కిల్ డెవలప్మెంట్ పై సెంటర్లో మెకానికల్, మెరైన్ సిస్టమ్స్ పై బుధవారం నుంచి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక యువతకు ప్రత్యేక సాంకేతిక నైపుణ్యాలతో సాధికారత కల్పించే లక్ష్యంతో కృష్ణపట్నంలోని అదాని స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్ (ఎఎస్‌డిసి) ప్రాంగణంలో సంవత్సరం మెకానికల్ ఇంజినీరింగ్, మెరైన్ సిస్టమ్స్ కోర్సును ప్రారంభించింది. కార్యక్రమంలో భాగంగా, తొలి బ్యాచ్‌లో 20 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా, ఈ ప్రాంతంలో నైపుణ్యం-ఆధారిత విద్యలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని సిబ్బంది తెలిపింది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) సిఇఒ జగదీష్ పటేల్ మాట్లాడుతూ మెరైన్, మెకానికల్ ఇంజినీరింగ్ రంగాలలో నైపుణ్యం అంతరాన్ని ఈ కోర్సు తగ్గించగలదన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న ఆశాభావాన్ని జగదీశ్ పటేల్ వ్యక్తం చేశారు. ఈ కోర్సు ద్వారా అభ్యర్థులకు అత్యాధునిక శిక్షణ లభిస్తుందని సిఇఒ జగదీష్ పటిల్ తెలిపారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మక అనుభవంతో మిళితం చేసి, వేగంగా అభివృద్ధి చెందుతున్న మెరైన్ ఇంజినీరింగ్ పరిశ్ర మలలో కెరీర్‌ల కోసం వారిని సన్నద్ధం చేస్తుందన్నారు. యువత జీవితాలను మార్చడం, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడడం ద్వారా అదానీ స్కిల్ డెప్‌మెంట్ సెంటర్ స్కిల్ డెవలప్‌మెంట్ దేశ నిర్మాణ లక్ష్యానికి తోడ్పడుతోందనిపే ర్కొన్నారు.సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆ ఫీసర్ (సీఓఓ) రాజన్ బాబు, హెడ్ హెచ్ ఆర్, అడ్మిన్ గణేష్ శర్మ, హెడ్ కార్పొరేట్ వ్యవహారాలు కె.ఎం. రామ్, హెడ్ టెక్నో కమర్షియల్ రమేష్ బాబు వేల, ఏఎస్డీసీ మేనేజర్ ఆపరేషన్స్ జి.కళ్యాణ్ కుమార్, అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సిబ్బంది, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

కేసులకు భయపడను..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కూటమి ప్రభుత్వం తనపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మండలంలోని మాచర్లవారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దువ్వూరు ప్రకాష్ రెడ్డి, సౌత్ ఆములూరు గ్రామానికి చెందిన చెరుకూరు శ్రీనివాసులు నాయుడులను పరామర్శించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజక వర్గంతోపాటు, జిల్లా వ్యాప్తిగా వైసిపి శ్రేణులకు అండగా నిలిచి, ఏ సమస్య వచ్చిన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలన్నా, ప్రజలు సంక్షేమ ఫలాలు అందుకుంటూ, సుఖసంతోషాలతో ఉండాలన్నా, మరలా తిరిగి రా ష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప, కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు కాకాణితో అన్నారు. కూటమి ప్రభుత్వం లో అవినీతి, అక్రమాలు తప్ప, అభివృద్ధి ఊసే కనిపించడం లేదంటూ సంబంధిత గ్రామాల ప్రజలు మాజీ మం త్రి గోవర్ధన్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.